




RNI No. APTEL/2010/ 36692 AKSHARA PRAKASAM akshara prakasam@gmaiil.com

# అక్షర ప్రకాశం

Published From Prakasam People News Paper






సంపుటి : 14 సంచిక : 4 ఆగష్టు 17 శనివారం 2024 ఎడిటర్ : బైరపునేని శ్రీనివాసరావు ప్రకాశం పేజీలు : 4 వెల - 2

## ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక బొత్స ఇంట్రెస్టింగ్ కామెంట్స్



విశాఖపట్నం/అమరావతి, (ఆగష్టు 16) : ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ (స్థానిక సంస్థల కోటా) స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బొత్సకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అంద జేశారు. దీంతో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే కాస్త ఎమ్మెల్సీ బొత్స అయ్యారు.! ధ్రువీకరణ పత్రం తీసుకున్నాక మీడియాతో మాట్లాడిన బొత్స ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

పేరు పేరునా..!

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏకగ్రీవం కావడం చాలా సంతోషంగా ఉందని బొత్స చెప్పుకొచ్చారు. 'నాకు బీఫామ్

2లో

# వాజ్‌పేయికి నివాళులు



## అర్పించిన ప్రధాని మోడీ మరియు ప్రముఖులు

న్యూఢిల్లీ, (ఆగష్టు 16) : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వ్ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి

మిగతా 2లో

# చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

- ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు
- స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటు



2లో

అమరావతి, (ఆగష్టు 16) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా

## ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం



అమరావతి, (ఆగష్టు 16) : ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారంనాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ వాహక నౌక నింగిలోకి దూసుకుపోయి ఈవోఎస్-8 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిందన్నారు. మన అంతరిక్షరంగ నిపుణులు దేశంకోసం ఎంతగానో తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారన్నారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వాతలపై ఈ ఉపగ్రహం పర్యవేక్షించడం సమాజానికి ఎంతో ప్రయోగజనకరమన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అంతరిక్షం రంగంలో దేశానికి గర్వకారణమయ్యే విషయాలతో మన కీర్తిని ఎప్పటికప్పుడు ఇనుమడింపచేస్తున్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## నారాయణపేట జిల్లాలో అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి

నారాయణపేట, (ఆగష్టు 16) : నారాయణపేట జిల్లా మద్దూరు మండలం జాదవరావు పల్లి గ్రామ సమీపంలోని తాటి గుట్టపై చిరుత పులి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దూరు మండలంలోని జాదరావుపల్లి తాటిగట్టు గుట్ట సమీపంలోని చెరువులో నీరు తాగడానికి వచ్చిన సమయంలో ఏదైనా జంతువు దాడి చేసి ఉండవచ్చు అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు సంబంధించి స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు చిరుత మృతిపై విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వైసీపీ నేత అవినాష్‌కు బిగ్ షాక్..



- దుబాయ్ వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

అమరావతి, (ఆగష్టు 16) : వైసీపీ నాయకుడు దేవినేని అవినాష్‌కు బిగ్ షాక్ తగిలింది. శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించగా.. శంషాబాద్ విమానాశ్రయం అధికారులు మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు. అవినాష్‌పై కేసులు ఉన్నందున ప్రయాణానికి అనుమతి ఇవ్వొద్దని పోలీసులు కోరారు. ఇమ్మిగ్రేషన్ సమయంలో అవినాష్‌పై లుకౌట్ నోటీసులు ఉండటంలో అప్రమత్తమైన పోలీసులు అవినాష్ దుబాయ్ ప్రయాణాన్ని అడ్డుకున్నారు. దీంతో చేసేది ఏమిలేక అవినాష్ శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెనక్కి వెళ్లిపోయారు. కాగా, టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడితోపాటు టీడీపీ నాయకుడు పట్టాభి ఇంటిపై జరిగిన దాడి ఘటనల్లో దేవినేని అవినాష్‌పై కేసులు నమోదయ్యాయి. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అవినాష్ నిందితుడిగా ఉన్నారు. అంతకుముందు మూడేళ్ల క్రితం మంగళగిరిలోని

2లో

## జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాద కేసులు

♦ ఉగ్రవాదులతో పోరాడేందుకు 'స్పెషల్ 19' టీమ్

న్యూఢిల్లీ, (ఆగష్టు 16) : జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద కేసులు పెరుగుతున్నాయి. గత 78 రోజుల్లో లోయలో 11 దాడులు జరిగాయి. ఆ తర్వాత భద్రతా దళాలు మోహరించి ప్రతి కదలికపై నిఘా ఉంచాయి. దీని కారణంగా ఉగ్రవాదులకు ముప్పుగా మారనున్న ఉగ్రవాదాన్ని నియంత్రించేందుకు 'స్పెషల్ 19' బృందాన్ని రంగంలోకి దించారు. జమ్మూలోని 8 తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో కౌంటర్ టెర్రర్ యూనిట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిప్యూటీ ఎస్పీ) నేతృత్వంలోని ఈ ప్రత్యేక బృందాలు ఎనిమిది జిల్లాల్లో వ్యూహాత్మకంగా మోహరించబడ్డాయి. ఉధంపూర్, కతువా,

2లో



## అయ్యన్న భాషకు మనస్తాపం చెందా

గుంటూరు, (ఆగష్టు 16) : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డిపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడిన భాషకు మనస్తాపం చెందానని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని అసభ్యంగా మాట్లాడటం సమంజసంగా లేదన్నారు. ఈ కారణంతోనే చంద్రబాబు ఇంటి వద్ద నిరసన తెలిపానని వివరణ ఇచ్చారు. ఆ కేసు విషయంలోనేలో పోలీసులు తనకు నోటీసులు ఇచ్చారని పోలీసులకు పూర్తి సమాచారం ఇచ్చానన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన భూమి మాత్రమే తన కుమారుడు కొనుగోలు చేశారన్నారు. పదవులు రానివారు పదవుల కోసం తనను

మిగతా 2లో

## రెడ్‌బుక్ పేరెత్తితేనే వైసీపీ నేతల పంచెలు తడిసిపోతున్నాయి



అమరావతి, (ఆగష్టు 16) : గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్, మైనింగ్ శాఖల్లో ప్రాథమికంగా 50 వేల కోట్ల దోపిడీ జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ

మిగతా 2లో...

అక్షర ప్రకాశం

## సంపాదకీయం

# వయనాడ్ విలయానికి కారకులు ఎవరు?

ఆ బాధ్యత నా జీవితంలో మహా కఠినమైన పని. పశ్చిమ కనుమలపై మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసులను సమీక్షించేందుకు గత ప్రభుత్వం నియమించిన కె. కస్తూరి రంగన్ కమిటీలో ఒక సభ్యురాలుగా ఉండడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. పశ్చిమ కనుమలను విధ్వంసం నుంచి పరిరక్షించే చర్యల పట్ల ఎందుకు అంత తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందో మనం చర్చించాల్సిన అవసరమున్నది. ఇటీవల 400మందిని బలిగొన్న వయనాడ్ విపత్తు లాంటి ఉపద్రవాలను చవిచూస్తున్నా పశ్చిమ కనుమల ప్రాంతాల ప్రజలు తమ ప్రాంత పర్యావరణ వ్యవస్థలను కాపాడుకోవడంపై మెరుగైన అవగాహనతో కూడిన శ్రద్ధాసక్తులను ఎందుకు చూపించడం లేదనేది నన్ను బాగా కలవరపెడుతోంది. సరే, కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నేను ఎదుర్కొన్న సందిగ్ధావస్థ గురించి తొలుత వివరిస్తాను. కస్తూరి రంగన్ కమిటీ, పౌర సమాజం వాగ్వ్యవహారంలో చెప్పాలంటే, మాధవ్ గాడ్గిల్ కమిటీ కీలక సిఫారసులను అస్పష్టం చేసి బలహీనపరిచేందుకు ఏర్పాటు చేసిన కమిటీ. కమిటీ మొదటి సమావేశం జరగకముందే ఏదో తప్పు చేశామనే భావన మాకు కలిగింది. ఆరు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమల ప్రాంతాన్ని సున్నిత పర్యావరణ ప్రాంతం (ఎకొలాజికల్లీ సెన్సిటివ్ ఏరియా)గా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ నివేదిక స్పష్టంగా సిఫారసు చేసింది. అయితే ఈ సిఫారసు ఆ ఆరు రాష్ట్రాలలో ఏ ఒక్కదానికీ ఆమోదయోగ్యం కాలేదు. గాడ్గిల్ నివేదికను తిరస్కరించాయి. కనుక కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నా విధి నిర్వహణ చాలా జటిలమైనదని నాకు బాగా తెలుసు. పశ్చిమ కనుమలను శీఘ్రగతిన పరిరక్షించేందుకు దోహదం చేసే పరిష్కారాన్ని కనుగొనడం ఎలా? పశ్చిమ కనుమలలో 1,37,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (80 శాతం)ను సున్నిత పర్యావరణ ప్రాంతంగా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసు చేసింది. ఈ రక్షిత సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రతి ప్రాంతంలోను అనుమతించదగిన కార్యకలాపాల వివరాలను విపులంగా సమకూర్చింది. ఇదిగో ఈ సిఫారసే తోటల ప్రాంతాలు, వ్యవసాయ భూములు ప్రభుత్వ నియంత్రణకు లోనవుతాయేమోననే భయాలు, సంకోచాలను సృష్టించడానికి దారి తీసింది. అయితే ఆ సిఫారసు చేయడంలో మాధవ్ గాడ్గిల్ ఉద్దేశం అది కాదని నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను. గాడ్గిల్ నాకు బాగా తెలుసు. పర్యావరణ, ప్రజల జీవనోపాధుల రక్షణకు అంకితభావంతో కృషి చేసిన పర్యావరణవేత్త. సామాజిక సమూహాల హక్కులను సంరక్షించాలని ఆయన సదా వాదించేవారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు సంపూర్ణ భాగస్వాములు కావాలనేది ఆయన ఆకాంక్ష. గాడ్గిల్ నివేదికకు ఆయన ఆకాంక్షకు విరుద్ధమైన భాష్యాలు చెప్పడం చాలా విచారకరమైన విషయం. ఎందుకలా జరిగింది? పశ్చిమ కనుమల ప్రాంతాలలో విధ్వంసకరమైన 'అభివృద్ధి' కార్యకలాపాలకు కారకులు, రాజకీయ ప్రాబల్యమున్న శక్తిమంతమైన స్వార్థపరశక్తులే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆరు రాష్ట్రాల ప్రభుత్వాల ప్రతినిధులు, ఇతరులతో చర్చలు జరిపిన అనంతరం కస్తూరి రంగన్ కమిటీ తన సిఫారసులు రూపొందించింది. 2013లో పర్యావరణ పరిరక్షణ చట్టంలోని 5వ సెక్షన్ కింద వాటిని జారీ చేశారు. నోటిఫై అయిన సిఫారసులు మాధవ్ గాడ్గిల్ కమిటీ నివేదికకు రెండు మార్పులు చేశాయి. మొదటిది– పశ్చిమ కనుమలలోని సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని 59,940 చదరపు కిలోమీటర్లకు కుదించింది. ఉపగ్రహాల ద్వారా తీసిన ఫోటోల ఆధారంగా పశ్చిమ కనుమలలో 60 శాతం తోటలు, వ్యవసాయ భూములు, మానవ ఆవాస ప్రదేశాలుగా ఉన్నాయని నిర్ధారించారు. వీటిని సాంస్కృతిక భూ దృశ్యం (కల్చరల్ ల్యాండ్ స్కేప్ - ప్రకృతి, మానవ చర్యలు రెండిటితో తీర్చిదిద్దబడిన ప్రాంతం)గా వర్గీకరించారు. సదరు భూములను ఉపయోగించుకుంటున్న తీరుతెన్నులను వెనక్కి అంటే పూర్వపు పరిస్థితికి మళ్లించలేము. కనుక మిగిలిన సహజ భూ దృశ్యం (నేచరల్ ల్యాండ్ స్కేప్)ను పరిరక్షించుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ సహజావరణంలో 20 శాతానికి పైగా పరిరక్షిత అడవులు, గ్రామాలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ చట్టం ఆ పరిరక్షిత గ్రామాల జాబితాను కూడా పేర్కొంది. పశ్చిమ కనుమలలో అనుమతిస్తున్న, అనుమంతించని కార్యకలాపాల సమగ్ర జాబితాను జారీ చేయకుండా విధ్వంసకర కార్యకలాపాలను చాలవరకు నిషేధించాలని కస్తూరి రంగన్ కమిటీ సిఫారసు చేసింది. దీని ప్రకారం ఇసుక తవ్వకాలతో సహా సకల మైనింగ్ కార్యకలాపాలు నిషిద్ధమయ్యాయి. అలాగే థర్మల్ విద్యుత్కేంద్రాలతో సహా సకల కాలుష్యకారక పరిశ్రమలు, భారీ స్థాయిలో భవన నిర్మాణ, ప్రాజెక్టులు, కొత్త టౌన్‌షిప్ ప్రాజెక్టులు మొదలైనవన్నీ నిషిద్ధమయ్యాయి. కస్తూరి రంగన్ కమిటీ సిఫారసులపై 2013లో జారీ అయిన నోటిఫికేషన్ ఇప్పటికీ అమలులో ఉన్నది. దానికింద పరిరక్షిత పశ్చిమ కనుమలలో నిషిద్ధ కార్యకలాపాలకు పర్యావరణ అనుమతులు ఇవ్వడం లేదు. అయితే ఈ విషయంలో ఒక కీలకమార్పు చోటుచేసుకున్నది. అది కేరళ రాష్ట్ర సంబంధితమైనది. కస్తూరి రంగన్ సిఫారసుల నోటిఫికేషన్‌పై కేరళ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. రక్షిత ప్రాంతాలలో మార్పులు చేయాలని కోరింది. కస్తూరి రంగన్ కమిటీ పేర్కొన్న నేచరల్ ల్యాండ్ స్కేప్‌లోని గ్రామాలను మొత్తంగా పరిరక్షిత ప్రదేశాలుగా వర్గీకరించకూడదని కేరళ ప్రభుత్వం వాదించింది.

# చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో–చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ చైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్– విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో–ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనా రోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచుకుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజనాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయక మని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధా రంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళులు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయ వేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలు స్తుందని చెప్పేవారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13 నెలల పాటు ఈ పదవిలో ఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు వాజ్ పేయ్.

# ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక బొత్స ఇంట్రెస్టింగ్ కామెంట్స్

ఇచ్చిన మా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు. ఎన్నిక ఏకగ్రీవం కావడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. శ్రావణ శుక్రవారం మంచి రోజు.. రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను. విశాఖపట్నం జిల్లా అభివృద్ధి కూడా ఇలాగే అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తాను' అని బొత్స మీడియాకు వెల్లడించారు. కాగా.. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరాతి ఘోరంగా పరాజయం పాలైన తర్వాత జరిగిన తొలి ఎన్నిక ఇదే.. ఇందులో వైసీపీ గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి.

ఏకగ్రీవం ఇలా..!

ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సమక్షంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి స్వతంత్ర్య అభ్యర్థి షేక్ షఫీ, వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ తరపున ఆయన ప్రతినిధులు హాజరయ్యారు. అన్ని పత్రాలు ఉండడంతో రెండు నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంది. స్వతంత్ర్య అభ్యర్థి షేక్ షఫీ తాను నామినేషన్ ఉపసంహరించుకున్నట్టు బుధవారమే పత్రాలు దాఖలు చేశారు. దీంతో వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఒక్కరే బరిలో ఉన్నట్టు అయ్యింది. అయినప్పటికీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాతే అధికారికంగా బొత్స సత్యనారాయణ ఎన్నికను ప్రకటించాల్సి ఉంది. దీంతో శుక్రవారం నాడు సాయంత్రం అధికారిక ప్రకటన వచ్చేసింది. కాగా.. ఎన్నిక ఏకగ్రీవం కావడంతో ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాత కోడ్ తొలగిపోనున్నది. ఈ విషయాన్ని రిటర్నింగ్ అధికారి మయూర్ అశోక్ వెల్లడించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కూటమి నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే.

# కెరీర్ చార్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్



ఒంగోలు, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : 10వ తరగతి, ఇంటర్మీడియట్ తరువాత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి. చదవవలసిన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా సమగ్ర శిక్ష, రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా రూపొందించిన కెరీర్ చార్ట్‌ను శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ కెరీర్ చార్ట్‌ను ప్రతి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ప్రదర్శించడం జరుగుతుందని డిఈఓ, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి సుభద్ర, రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ శ్రీ బి. లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్ శ్రీ యం. మురళీ కృష్ణ, సెక్రటరీ శ్రీ ఎన్. సురేంద్ర బాబు, ట్రెజరర్ శ్రీ రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్న భాషకు మనస్తాపం చెందా

తిడుస్నారని మండిపడ్డారు. "ఏదైనా కక్ష ఉంటే నాపై చూపించుకోండి. పిల్లల జోలికి ఎందుకు..? నేను ఎటువంటి తప్పు చేయలేదు" అని స్పష్టం చేశారు. రాజకీయాలలో విలువలు, విశ్వసనీయత అవసరమన్నారు. పరుష పదజాలం తాము ఉపయోగిస్తే ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో చూస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధంగా ముందుకు వెళ్తే తప్పకుండా ఇలాంటి తీర్పుని ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. తప్పకుండా చరిత్ర పునరావృతం అవుతుందన్నారు. న్యాయపరంగా ఈ కేసులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జోగి రమేష్ వెల్లడించారు. కాగా.. ఈరోజు మంగళగిరి రూరల్ స్టేషన్‌కు జోగి రమేష్ వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పై దాడి కేసులో జోగిని విచారణ నిమిత్తం పోలీసులు పిలిచారు. నాలుగు రోజుల నుంచి వాయిదాలు వేస్తున్న రమేష్.. ఈ రోజు డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరయ్యారు.

# రెడ్‌బుక్ పేరెత్తితేనే వైసీపీ నేతల పంచెలు తడిసిపోతున్నాయి

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆ రెండు శాఖల్లో దోపిడీపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నారు. విచారణకు సహకరించకుండా అధికారులు పారిపోతున్నారని చెప్పారు. తప్పు చేయనప్పుడు వీరికి భయమెందుకు? అని ప్రశ్నించారు. డిస్టలరీల ద్వారా నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. అధికారుల ద్వారా గనుల యజమానులను బెదిరించి స్వాధీనం చేసుకున్నారన్నారు. తవ్వే కొద్ది వీరి అవినీతి భాగోతాలు బయటపడు తున్నాయని అన్నారు. రెడ్ బుక్ పేరు ఎత్తితేనే వైసీపీ నేతలకు పంచెలు తడిసిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలలో నుంచి వచ్చిందే రెడ్ బుక్ అని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై మాజీ మంత్రి జోగి రమేష్ దాడి చేసి విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఆనాడు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా వ్యవహరించిన కొడాలి నాని, వంశీ, రోజాలు నేడు ఏమయ్యారని అడిగారు. వైసీపీ నేత దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లేందుకు ప్రయత్నిస్తే ఎయిర్ పోర్ట్ నుంచి వెనక్కి తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ కబ్జాలు, దౌర్జన్యాలు తదితర అంశాలపై ప్రజా దర్బార్‌లో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాద కేసులు

రియాసి, దోడా, కిష్త్వార్, రాంబన్, రాజౌరి, టెయిల్స్‌తో సహా ఈ బృందాలను మోహరించారు. ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో తీవ్రవాద సంఘటనలు నమోదైన పిర్ పంజాల్, చీనాబ్ పర్వత శ్రేణులు వంటి అత్యంత సున్నితమైన ప్రదేశాలు ఉన్నాయి. ఈ కొత్త యూనిట్ల పరిధిలోకి వచ్చే నిర్దిష్ట ప్రాంతాలు: ఉధంపూర్ జిల్లా: లాటి, పంచారి, కథువా జిల్లా: మల్హార్, బని, రియాసీ జిల్లా: పౌని/రాన్సూ, మహెూర్/చస్సానా, గులాబ్‌ఘర్, పసానా, దోడా జిల్లా: దేసా/కస్తిగర్, అసర్ కిష్త్వార్ జిల్లా: దచాన్, ద్రబ్షల్లా, రాంబన్ జిల్లా: రామ్సు, చంద్రకోట్/బటోటే, సంగల్దాన్/ధరంకుండ్, రాజౌరి జిల్లా: కలకోట్, పూంచ్ జిల్లా: బఫ్లియాజ్/బెహ్రాంగల్లా, మండి/లోరాన్ గుర్సాయి. ఈ బృందాలు ఇతర భద్రతా దళాలతో సమన్వయంతో పని చేస్తాయి. ప్రధానంగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి పనిచేస్తాయి. వారు తమ అధికార పరిధిలో సాధారణ నేరాలను కూడా డీల్ చేస్తారు. తాజా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి, ఆ ప్రాంత భద్రతను పరిష్కరించేందుకు ఈ బృందాలు ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న దుర్మార్గపు దాడుల కారణంగా.. ఆగస్టు 14 న, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో సమావేశాన్ని పిలిచి, ఈ దాడులను ఆపడానికి మార్గాలను చర్చించారు. ఇంతలో దోడాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. ఇందులో ఒక సైనికుడు వీరమరణం పొందాడు. అయితే, దేశాన్ని రక్షించేందుకు సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేస్తుంటే, వారు నిరంతరం ఉగ్రవాదుల దుష్ట ప్రయత్నాలను తిప్పికొడుతూ, పూర్తి ధైర్యంతో పోరాడుతున్నారు.

# వైసీపీ నేత అవినాష్‌కు బిగ్ షాక్..

టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. ఈ దాడి వెనుక అవినాష్ హస్తం ఉందనే ఆరోపణలు వినిపించాయి. ఇందులో భాగంగానే ఆయనపై పలు కేసు నమోదయ్యాయి. దేవినేని అవినాష్ దుబాయ్ పారిపోయేందుకు ప్రయత్నం చేశారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా, అంతకుముందు 2019 ఎన్నికల్లో గుడివాడ నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి చెందారు. తర్వాత వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ తరఫున దేవినేని అవినాష్ విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. వైసీపీ హయాంలో టీడీపీ నేతలపై దూకుడుగా వ్యవహరించిన ఆయన టీడీపీ కార్యాలయాలపై దాడిలో ప్రధాన పాత్ర పోషించారనే అనుమానాలు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, శంషాబాద్ విమానాశ్రయంలో దేవినేని అవినాష్ విదేశీ పర్యటనను అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైందని, ప్రయాణానికి అనుమతి ఇవ్వొద్దని మంగళగిరి పోలీసులు శంషాబాద్ పోలీసులకు సూచించారు. అనుమతి నిరాకరించడంతో అవినాష్ వెనుదిరిగారు.

# గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభం





గుడివాడ, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : నిన్న ముఖ్యమంత్రి గారు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈరోజు 99 క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా 7:30 కి ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆ ప్రకారం ఈరోజు 7:30 కి ప్రారంభించాం. 2014 -19 మధ్య 203 క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. 173 క్యాంటీన్లు అప్పుడే ప్రారంభించాం. రోజుకు రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నాం. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశాం. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. మిగిలినవి సెప్టెంబర్ నెల ఆఖరిలోగా ఏర్పాటు చేస్తాం. పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం 15 రూపాయలకే మూడు పూటలా అందిస్తున్నాం. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తున్నాం. దీనిలో ప్రభుత్వం 75 రూపాయలు భరిస్తున్నది. చాలామంది దాతలు అన్న క్యాంటీన్లకు సహాయం అందించడానికి ముందుకు వస్తున్నారు. దాతలు ఇచ్చిన నిధులతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్‌లను నిరంతరం కొనసాగిస్తాం.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన బోథ్ తాజా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



బజార్ హత్నూర్, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : గత 20 సంవత్సరాల పూర్వ పరిచయంతో బోథ్ తాజా మాజీ ఎంపీపీ నూతన సొనాల వాసి అయిన తుల శ్రీనివాస్ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సొనాల మండలంలోని శివాజీ విగ్రహం నుంచి ప్రైమరీ స్కూల్ వరకు రోడ్డు సొనాలలో రొడ్డంతా గుంతలు గుంతలుగా ఏర్పడిందని వివరించగా ఆయన మరమ్మతులకు తుల శ్రీనివాస్ విన్నపం మేరకు తక్షణమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జిల్లా అధికారులను ఆదేశించారని శ్రీనివాస్ తెలిపారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభించవలసిందిగా చెప్పారని పేర్కొన్నారు. అలాగే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో రూపాయలు 2.50 కోట్ల వ్యయంతో శాశ్వత సిసి రోడ్డు పనులు టెండర్‌కు, సెంట్రల్ లైట్లు మంజూరుకు చొరవ తీసుకున్నందుకు మంత్రికి, అలాగే ఎమ్మెల్యేకు సొనాల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ కోరికలు మన్నించి సహాయం అందించిన వీరికీ రుణపడి ఉంటామని తెలియజేశారు.

# పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం చేయాలి





ఒంగోలు, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : జిల్లాలో జలజీవన మిషన్ పథకం ద్వారా చేపట్టి పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, ఆర్డబ్ల్యూఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా సమీక్షిస్తూ, జిల్లాలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టి, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రూ.654.67 కోట్లతో 2424 పనులు ప్రతిపాదించగా, 1721 పనులు మంజూరు కావడం జరిగిందని, ఇప్పటివరకు 1304 పనులు పూర్తి అయ్యాయని, మరో 185 పనులు పురోగతిలో ఉన్నాయని, 232 పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పురోగతిలో వున్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రోజు వారీ లక్ష్యాల ను నిర్దేశించుకొని పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడకుండా ప్రతి హబిటెషన్ వారీగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా క్రమం తప్పకుండా వాటర్ టెస్టింగ్ చేసి వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత ఎంపిడిఓలను సమన్వయం చేసుకుంటూ చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా మొదలు కాని పనులు మొదలు పెట్టే లా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీ మర్ధన్ ఆలి, ఈఈలు, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్ని తాకిన పూల ధరలు



బజార్ హత్నూర్, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : ప్రజల భక్తిని.. అవసరాలను క్యాష్ చేసుకుంటున్న వ్యాపారస్తులు|శ్రావణ మాసంలో వరుస శుభకార్యాలు, వరలక్ష్మీ వ్రతం కారణంగా పూల ధరలు మూడింతలు పెరిగాయి. దీనికి వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడమూ ప్రభావం చూపుతోంది. గత నెలలో మల్లెల ధర కేజీ రూ 550లు ఉండగా ఇప్పుడు రూపాయలు 1,500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ 200 నుంచి రూపాయలు 350, పసుపు చామంతి రూపాయలు 150 నుంచి రూపాయలు 400, కనకాంబరం రూపాయలు .100 నుంచి రూ 300, లిల్లీ రూపాయలు 150 నుంచి రూపాయలు 500, జాజులు రూపాయలు 300 నుంచి రూపాయలు 1,200కు చేరాయి. దీంతో కొనలేక.. కొనక తప్పలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# 20 కిలోల గంజాయి స్వాధీనం


## - ముగ్గురు ఒడిషా వాసులుపై కేసు నమోదు


రామభద్రపురం, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : మండల పరిధిలో కొట్టక్కి జంక్షన్ వద్ద ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాదారణ వాహన తనిఖీల్లో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఒడిషా రాష్ట్రని వాసి హర ప్రసాద్ హన్సా(40)ను తనిఖీ చేయగా వాహన డిక్కీలో సుమారు 20 కేజీల గంజాయి దొరికినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఒడిషా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా సుంకి నుంచి ఈ గంజాయి తరలిస్తున్నట్లు తెలిపాడని,ఈ గంజాయి తరలింపుకు మలాజిగిరి జిల్లా గురుసేతు గ్రామానికి చెందిన జినుపంగి,పాతిసిగోయి సహకారం ఉందని విచారణలో తేలినట్లు తెలిపారు. ముగురుపై కేసు నమోదు చేసి సరుకును సీజ్ చేశామన్నారు. సరుకుతో పట్టుబడిన ప్రసాద్ హన్సా మాత్రమే తమ అదుపులో ఉన్నాడని మిగతా ఇద్దరూ ఇంకా పట్టుబడాల్సి ఉందన్నారు. సీజ్ చేయబడిన గంజాయి ఖరీదు సుమారు 1లక్ష వరకు ఉంటుందన్నారు.ఇంకా లోతుగా విచారణ జరిపి అక్రమ రవాణాను అరికట్టేందుకు ముమ్మర తనిఖీలు నిర్వహించి నున్నట్లు ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు.

# అమ్మవార్ల ఆలయాలకు శ్రావణ శోభ

## - కనకమహాలక్ష్మి అమ్మవారికి నూతన వస్త్రాలు

## - కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించిన గంట్ల





అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని. పలు ఆలయాలు భక్తులతో. రద్దీగా కనిపించాయి. తెల్లవారుజామునే అమ్మవాలను సుప్రభాతం మేలుకొలుపు ఆరాధన సాధి. గావించారు అనంతరం భక్తులకు అమ్మవారు దర్శనాలు కల్పించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండల సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట సింబల్. కనకమహాలక్ష్మి అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు.. అలాగే కన్యకా పరమేశ్వరాలయంలో కూడా దాంట్లో ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారిల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుబిక్షింగా ఉండాలని కోరుకున్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



ఒంగోలు, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ నందు జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రకాశం జిల్లాను బాల కార్మికుల రహితగా చేయాలన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. డ్రైవ్ నిర్వహించి బాల కార్మికుల ను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదా అని మళ్ళీ ఒక్కసారి సంబందిత అధికారులు పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ శ్రీమతి గాయత్రి దేవి, జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి సుభద్ర, పిల్లల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ శ్రీ ఆర్ సునీల్ కుమార్, కార్మిక శాఖ సహాయ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలులో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సదస్సు





ఒంగోలు, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : ఉపాధి హామీ పథకం కింద క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉండేందుకు తగు ప్రణాళికను సిద్ధం చేసుకొని అందు కనుగుణంగా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి వరకు పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, ఎం.పి.డి.ఓ లతో జిల్లాకలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా సమావేశమై శాఖల వారిగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, అందులో భాగంగా నిర్దేశించిన సిఆర్డి యాక్షన్ ప్లాన్, 100 రోజులు జిల్లా స్థాయి ప్రణాళిక, 365 రోజుల జిల్లా స్థాయి ప్రణాలిక, లేబర్ బడ్జెట్ లక్ష్య సాధన, గ్రామ స్థాయిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కొత్త పనులను గుర్తించడం, హార్టికల్చర్ ప్లాంటేషన్ మరియు కమ్యూనిటి ప్లాంటేషన్, హౌసింగ్ 90 రోజులు, ఉపాధి హామీ పథకం కింద 3 సంవత్సరాల ప్లాంటేషన్ నిర్వహణను క్లోజ్ చేయడం, ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామకం ప్రక్రియ, క్యాటిల్ షేడ్స్, వాటర్ షేడ్స్ నిర్మాణాలు తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌లో భాగంగా ఫిట్టింగ్, మొక్కలు నాటే పనులపై మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాది కూలీల మొబిలైజేషన్, 100 రోజుల పని దినాల కల్పనపై ఏపిడిలు, ఏపిఓల ప్రత్యేక శ్రద్ధపెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద ఇంటి నిర్మాణ పనులకు కూడా ఉపాది కూలీలను వినియోగించుకునేందుకు అవకాశం కలదని తద్వారా జాబ్ కార్డ్ కలిగిన వారికి ఉపాదిని కల్పించేందుకు కృషి చేయాలన్నారు. దీనితో పాటు హార్టికల్చర్ ప్లానిటేషన్ కి యాక్షన్ ప్లాన్ సిద్దం చేయడం జరిగిందని ఇందులో భాగంగా ఫిట్టింగ్, మొక్కలు నాటే పనులను ప్రారంభించాలన్నారు. మెటీరియల్ కాంపొనెంటును పెంచే విషయంపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఒక కోటి 56 లక్షల పనిదినాలు కల్పన లక్ష్యం కాగా, ఇప్పటి వరకు ఒక కోటి 7 లక్షల పనిదినాలు కల్పించడం జరిగింది. మిగిలిన పనిదినాల లక్ష్య సాధనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం గల పనులపై దృష్టి సారించాలని ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను పూర్తి చేయాలన్నారు.. జిల్లాలో చేపడుతున్న ఫారం ఫాండ్స్ , ఫీడర్ ఛానల్ పనులు, అమృత్ సరోవర్ పనులు, రోడ్డు ఫార్మేషన్, సప్లై ఛానల్ హార్టికల్చర్, ట్రెంచ్ వర్క్స్, బౌండరీస్, తదితర పనులకు సంబంధించిన అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు.. క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉండేందుకు తగు ప్రణాళికను సిద్ధం చేసుకొని అందు కనుగుణంగా అందరూ సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి వరకు పనిచేయాలని తద్వారా నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయగలమని తెలిపారు. ఉపాధి హామీ పథకం యొక్క నియమ నిబంధనలను తప్పక పాటిస్తూ పనులను చేపట్టాలని,లక్ష్యాల సాధనకు క్షేత్ర స్థాయిలో పర్యటించి మరింత భాధ్యతతో విధులను నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ నెల 23న గ్రామ సభలు పటిష్టంగా నిర్వహించేలా ఎం.పి.డి.ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీ అర్జున్ రావు, పశు సంవర్ధక శాఖ జెడి డా, బేబి రాణి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ శ్రీ మార్దన్ ఆలి, హౌసింగ్ పిడి శ్రీ పేరయ్య, ఎపిఎంఐపి పిడి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీ గోపి చంద్, జిల్లాలోని ఎం.పి.డి.ఓ లు, ఎపిడిలు, ఎపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పునఃప్రారంభమైన అన్నక్యాంటీన్

- క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- పేదలకు స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు..
- క్యాంటీన్ నిర్వహణకు ప్రజల విరాళాలు













కందుకూరు, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల పునః ప్రారంభంలో భాగంగా... కందుకూరులో అన్న క్యాంటీన్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభమైంది. ముందుగా క్యాంటీన్ సమీపంలోని రావిచెట్టుకు పూజలు చేయడం, స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం, నూతన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు కలిసి పేదలకు స్వయంగా పదార్థాలు వడ్డించడమే కాక తాము కూడా రుచి చూశారు. ప్రారంభోత్సవం రోజున మూడుపూటలకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేవలం 5 రూపాయలతో మూడుపూటలా పేదవాడి కడుపు నింపాలన్న చంద్రబాబు ఆలోచన చాలా గొప్పదన్నారు. గత ప్రభుత్వంలో జగన్ దుర్మార్గంతో క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్ట కొట్టారని విమర్శించారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లో క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హొదాలో చంద్రబాబు హామీ ఇచ్చారని, దాని నిలబెట్టుకుంటూ ఇంకా ముందుగానే క్యాంటీన్లను మొదలు పెట్టారని ఎమ్మెల్యే అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మీద క్యాంటీన్లు ఏర్పాటు చేయటం ఆయనను ఘనంగా స్మరించుకోవడమేనని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో, కందుకూరులో ప్రతిపూట 500 మందికి పైగా పేదలు కడుపునిండా భోంచేసేవారని, ఇప్పుడు కూడా అదే రుచి, శుచితో క్యాంటీన్ నిర్వహణ ఉంటుందని హామీ ఇచ్చారు. ఇకనుంచి తాను స్వయంగా క్యాంటీన్ పై పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. చుట్టుపక్కల ఎక్కువగా ఉండే కూలీలు, చిరువ్యాపారులు, చిరుద్యోగులకు క్యాంటీన్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బ్యాంక్ అకౌంట్‌కు ఎవరైనా విరాళాలు పంపవచ్చని ఎమ్మెల్యే సూచించారు. పుట్టినరోజు, ఇతర ఫంక్షన్‌ల రోజున వారి వారి పేర్ల మీద విరాళాలు అందించి పేదలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజలు, వ్యాపారులు ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయొద్దని, స్వచ్ఛ కందుకూరు కోసం సహకరించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. పట్టణంలో 100 శాతం వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గుణ్ణంకట్ట, పోస్టాఫీస్ ప్రాంతాలలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు కోరగా, అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

అన్నక్యాంటీన్ కు దాతల విరాళాలు

ఎమ్మెల్యే పిలుపుతో, మొదటిరోజే పలువురు దాతలు అన్నక్యాంటీన్ల నిర్వహణకు విరాళాల రూపంలో 2,29,635 రూపాయలు అందించారు. కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, సూర్యబార్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు 55,555 రూపాయలు, వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ యజమాని తానికొండ ప్రవీణ్ 50 వేలు, సత్యసాయి జువెలరీస్ యజమాని కాకుమాని ప్రవీణ్ 25 వేలు, లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకుడు రాజవరపు మాలకొండయ్య 25,116 రూపాయలు, కందుకూరుకు చెందిన కొత్త వెంకటేశ్వర్లు 10,116 రూపాయలు, లైఫ్ స్టైల్ అధినేత కొత్తూరు వెంకట సుధాకర్ 10,116 రూపాయలు, గుర్రం వెంకటేశ్వర్లు 10 వేలు, సుదర్శి శ్యాంప్రసాద్ 10 వేలు, షేక్ నజీర్ బాషా 10 వేలు, మోదడుగు లక్ష్మణ కుమార్ 5,116 రూపాయలు, చాకిచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున 5,500 రూపాయలు, ముచ్చు రామకోటయ్య 5,116 రూపాయలు, చల్లా చెంచురామయ్య తరపున ఆయన కుమార్తె మీనాక్షి 5 వేలు రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఇంకా కంసాని మయూరి, అనంత రాగయ్య, తుమ్మల వేణు మాధవలు వెయ్యి రూపాయలు చొప్పున విరాళంగా అందజేశారు. వీరందరినీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు మాదాల లక్ష్మీనరసింహం వేముల గోపాలరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, నియోజవర్గ బిజెపి ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, జనసేన నాయకులు మదన్, టిడిపి నాయకులు ఉన్నం వీరాస్వామి, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, ముచ్చు శ్రీను, వడ్డేళ్ల రవిచంద్ర, షేక్ రఫీ, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, ముచ్చు వేణు, కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య, అన్ని వార్డుల అధ్యక్షులు వివిధ కమిటీల్లో సభ్యులు పాల్గొన్నారు.

# ఒంగోలు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభం

ఒంగోలు, అక్షర ప్రకాశం (ఆగష్టు 16) : ఆకలితో ఉన్న పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా “అన్నక్యాంటీన్ల”ను తమ ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు మరియు వాలంటీర్ల శాఖామాత్యులు శ్రీ. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సుమారు రూ.25 లక్షలతో ఆధునీకరించిన ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్లను శుక్రవారం అధికారికంగా ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్న క్రమంలో కర్నూలు రోడ్డులోని పవర్‌ఆఫీస్ సమీపంలో ఉన్న అన్నక్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసన సభ్యులు శ్రీ. దామచర్ల జనార్ధనరావు, ఎస్.ఎన్.పాడు శాసనసభ్యులు శ్రీ. బి.ఎన్. విజయ్ కుమార్, ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, మేయర్ శ్రీమతి గంగాడ సుజాతలతో కలిసి ఆయన ప్రారంభించారు.

స్వయంగా వడ్డించడంతోపాటు ప్రజలతో కలిసి వారు భుజించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో బాధ పడకూడదన్న సంకల్పంతోనే తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ. నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో రేషన్ బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఆయన స్ఫూర్తితోనే అనంతరం శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని గత టి.డి.పి. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగించలేదని, ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం ఈ భవనాలను ఆధునీకరించి పునఃప్రారంభించిందన్నారు. రూ.5 లకే ఉదయం అల్పాహారం, రూ.5 లకే మధ్యాహ్న భోజనం, రూ.5 లకే రాత్రి భోజనం మంచి నాణ్యతతో అందిస్తున్నామన్నారు. గతంలో పనిచేస్తున్న క్యాంటీన్లను ఈ నెలాఖరులోపు పునఃప్రారంభిస్తామన్నారు. గతంలో మంజూరై నిర్మాణ దశలో ఆగిపోయిన కాంటీన్లను ఈ సంవత్సరంలోనే పూర్తిచేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిని సెల్ఫ్ ఫైనాన్సింగ్తో నిర్వహించేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలోనూ అన్న క్యాంటీన్లను పెట్టే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తెలిపారు.









Published by : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. , Printed by : Nannuri Subba Rao, Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Printed at : Vijaya Printers (offset Printing), Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Published from : Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Editor : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Cell : 9848997263, E.mail : aksharaprakasam@gmail.com,